RNI No - APTEL/2022/81596

janodaya

# జనోదయ

కరీంనగర్ మంగళవారం 16.12. 2025 సంపుటి : 03 సంచిక : 15 పేజీలు : 08 వెల: రూ.5

Karimnagar Tuesday 16.12.2025 Volume:03 Issue 15 Pages 08 Cost 5/

తెలుగు దినపత్రిక

## ఓటమిని జయించి విజేతగా నిలిచి

స్ఫూర్తి

5



ఓటమి నేర్పిన పాఠా లనే తన విజయానికి మెట్లుగా మార్చు కుని ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించిన అనిల్ కుమార్ నేటి యువతకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

# ఆయుధాలు వదిలేద్దాం

## ప్రజల్లోకి వెళ్దాం..

- 2019, 2024లోనే మావోయిస్టు పార్టీ నిర్ణయం
- కొంతమంది వ్యతిరేకతతో ఆగిపోయిన తీర్మానం
- వెలుగులోకి వచ్చిన పార్టీ పొలిట్‌బ్యూరో డాక్యుమెంట్

'ఆయుధాలను వదిలేసి.. ప్రజల్లోకి వెళ్దాం' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో గతంలోనే నిర్ణయం తీసుకుంది. దాదాపు మూడు న్నరేండ్ల తర్వాత 2024లో జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశంలోనే ఆయుధాలు వదిలేయాలనే ప్రతిపాదన వచ్చిందని, దానిపై కొందరు ఏకీభవిం చగా.. మరికొందరు వ్యతిరేకించారని తెలిసింది. పొలిట్‌బ్యూరోలో తీసుకున్న నిర్ణయాలను దేశం లోని అన్ని క్యాడర్లు, కమిటీలకు చేరేలా సిద్ధం చేసిన డాక్యుమెంట్ తాజాగా వెలుగులోకి వచ్చింది.

**హైదరాబాద్, డిసెంబర్ 15 :**
'ఆయుధాలను వదిలేసి.. ప్రజల్లోకి వెళ్దాం' అని మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ, పొలిట్ బ్యూరో గతంలోనే నిర్ణయం తీసుకుంది. దాదాపు మూడున్నరేండ్ల తర్వాత 2024లో జరిగిన పొలిట్‌బ్యూరో సమావేశంలోనే ఆయుధాలు వదిలేయాలనే ప్రతిపాదన వచ్చిందని, దానిపై కొందరు ఏకీభవించగా.. మరికొందరు వ్యతిరేకించారని తెలిసింది. పొలిట్‌బ్యూరోలో తీసుకున్న నిర్ణయాలను దేశంలోని అన్ని క్యాడర్లు, కమిటీలకు చేరేలా సిద్ధం చేసిన డాక్యుమెంట్ తాజాగా వెలుగులోకి వచ్చింది. అందులో మావోయిస్టు పార్టీ పొలిట్‌బ్యూరో తీసుకున్న నిర్ణయాలు, పార్టీ నష్టపోతున్న పరి స్థితులు, అందుకు కారణమైన పోలీసు ఆపరేషన్లు, తగ్గిన రిక్రూట్‌మెంట్‌లు, పెరిగిన మావోయిస్టుల మరణాలపై సుదీ ర్ఘమైన డాక్యుమెంట్‌లో ప్రస్తావించారు. ఈ డాక్యుమెంట్‌ను ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో జరిగిన అన్ని రాష్ట్రాల డీజీపీల సదస్సులో తెలంగాణ డీజీపీ శివధర్‌రెడ్డి అందజేయగా.. దానిపై సుదీర్ఘమైన చర్చ జరిగినట్టు తెలిసింది. పొలిట్‌బ్యూరో విడు దల చేసిన డాక్యుమెంట్ ప్రకారం.. గడిచిన మూడేండ్లలో 683 మంది మావోయిస్టులు చనిపోయారని, వారిలో 190 మంది మహిళలు ఉన్నారని ప్రస్తావించారు. మూడేండ్లలో మావోయిస్టులు మొత్తం 669 ఆపరేషన్లు నిర్వహించారని, వాటిలో 261 మంది పోలీసులు మృతిచెందగా, 516 మంది గాయపడ్డారని, 25కు పైగా ఆయుధాలను స్వాధీనం చేసు కున్నామని పేర్కొన్నారు.



### పరిస్థితులకు తగ్గట్టుగా క్యాడర్ బలోపేతానికి నిర్ణయం

ఆయుధాలను వదిలేసి, ప్రజల్లో కలిసిపోవాలని, మారుతున్న పరిస్థితులకు తగ్గట్టుగా పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయాలని 2019లో నిర్వహించిన పార్టీ వారోత్సవంలోనే నిర్ణయం తీసుకున్నట్టు తాజా డాక్యుమెంట్‌లో ప్రస్తావించారు. పార్టీ కీలక నేతలను కోల్పోయిందని, బలగాల చర్యలను తిప్పి కొట్టడంలో కేంద్ర కమిటీతో పాటు స్టేట్, జోనల్ కమిటీలు విఫలమయ్యాయని పేర్కొన్నారు. ఈ క్రమంలోనే పార్టీ చాలా బలహీనపడిందని వివరించారు. మాస్ బేస్‌ను ఆకర్షించేలా వర్గ పోరాటాలు చేయలేకపోయామని పేర్కొన్నారు. తిరిగి 2024లో కూడా పొలిట్‌బ్యూరో సమావేశంలో ఆయుధాలు వదిలేద్దామని కొందరు, వద్దని మరికొందరు పట్టుబట్టడం ఆ మీటింగ్ విఫలమైనట్టు తెలుస్తున్నది. మావోయిస్ట్ పార్టీ ముక్కలు కావడానికి కూడా ఈ మీటింగే కారణమని అంటున్నారు.

## జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపుపై హైకోర్టులో పిటిషన్

4



## విజయ్ ఈరోడ్ ర్యాలీకి పర్మిషన్

- 84 కండీషన్స్

కరూర్ తొక్కిసలాట తర్వాత ప్రముఖ నటుడు, టీవీకే చీఫ్ విజయ్ మరో ర్యాలీకి సిద్ధమయ్యారు.



వివరాలు 2

## భారత్‌కు మళ్లీ వస్తా

మీకోసం కచ్చితంగా ఒక మ్యాచ్ ఆడుతా

ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ




భారత్‌లో పర్యటిస్తున్న ఫుట్‌బాల్ దిగ్గ జం లియోనల్ మెస్సీ , అతడి బృందం అభి మానుల ప్రేమాభిమానాలకు పులకించిపోతు న్నారు. 'గోట్ ఇండియా టూర్ 2025'లో భారత్‌లో అడుగుపెట్టినా మెస్సీ టీమ్‌కు అ డుగడుగనా జననీరాజనం లభించింది. మూడో రోజు ఢిల్లీలో అపూర్వ స్వాగతం అనంతరం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఫ్యాన్స్‌ను అలరించాడు మెస్సీ. టీ20 ప్రపంచకప్ టికెట్ విడుదల చేసిన తర్వాత.. భారీగా తరలివచ్చిన అభిమానలను ఉద్దేశించి ఫుట్‌బాల్ ఐకాన్ మాట్లాడాడు.

3

# రేవంత్‌ది అసమర్థ పాలన

### కాంగ్రెస్ గల్లంతు ఖాయం



- పంచాయతీ పోరులో అధికార పార్టీకి బీటలు
- ఈ ఎన్నికల ఫలితాలు రేవంత్‌కి చెంపపెట్టు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపాటు

6


అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా మ రోసారి తేల్చిచెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్ర భుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రాష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిద ర్శనమని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థి కూన భాస్కర్‌ని గెలిపించండి

### అభివృద్ధికి తోడ్పడండి

### మంత్రి వివేక్ వెంకటస్వామి

**జనోదయ, జైపూర్,డిసెంబర్ 15**



మంచిర్యాల జిల్లా జైపూర్ మండలంలో మంత్రి వివేక్ వెంకటస్వామి ఆధ్వర్యంలో కాంగ్రెస్ బలపరుస్తున్న ఉంగరం గుర్తు గూడ భాస్కర్‌ని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని మంత్రి వివేక్ వెంకటస్వామి కోరారు. గూడ భాస్కర్‌ను గెలిపిస్తే సంక్షేమ పథకాలు అభివృద్ధి తోడ్పడుతాడని గ్రామ ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడమే తన ప్రధాన సంకల్పం అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలోని పలు కాలనీలలో ప్రజలతో నేరుగా మమేకమై సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామంలో ప్రాథమిక వసతుల లోపాలను తొలగించడమే తన తొలి ప్రాధాన్యమని తెలిపారు. తాగునీటి సరఫరా మెరుగుదల, పరిశుభ్రత కార్యక్రమాల బలోపేతం, వీధిదీపాల ఏర్పాటు, మురుగునీటి కాలువల అభివృద్ధి, సీసీ రోడ్లని ర్మాణం వంటి అంశాల్లో కార్యాచరణ రూపొందిస్తానన్నారు. గ్రామ అభివృద్ధి కాంగ్రెస్ అభ్యర్థితోనే సాధ్యమని కావున తనను గెలిపించాలని ప్రజలను కోరారు. ఉంగరం గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో సర్పంచ్‌గా గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు, అన్ని కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# అధికారులు, సిబ్బంది సకాలంలో పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలి

### జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**జనోదయ:మంచిర్యాల:**



జిల్లాలో ఈ నెల 17వ తేదీన జరగనున్న 3వ విడత పంచాయతీ పోలింగ్ నిర్వహణ కొరకు విధులు నిర్వహించే అధికారులు, సిబ్బంది వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు సకాలంలో చేరుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. సోమవారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చెన్నూర్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, భీమారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జైపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మందమర్రి మండల కేంద్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాల- జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన 3వ విడత ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలను ఆయా మండలాల మండల పరిషత్ అభివృద్ధి అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా జరిగేందుకు పూర్తి స్థాయిలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఓటింగ్, కౌంటింగ్ కొరకు అవసరమైన సామాగ్రి పంపిణీ చేయడంతో పాటు ఎన్నికల అధికారులు, సిబ్బందిని నియమించడం జరిగిందని తెలిపారు. ఈ నెల 16వ తేదీన అధికారులు నిర్దేశిత సమయానికి తమకు కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కేంద్రాలలో రిపోర్టు చేయాలని, ఆయా పోలింగ్ కేంద్రాల వారిగా కేటాయించిన ఎన్నికల సామాగ్రి పంపిణీ చేయడం జరుగుతుందని తెలిపారు. 3వ విడతలో భాగంగా ఈ నెల 17వ తేదీన జిల్లాలోని చెన్నూర్, కోటపల్లి, భీమారం, జైపూర్, మంద మర్రి మండలాలలో గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. పోలింగ్, పోలింగ్ సిబ్బంది,సూక్ష్మ పరిశీలకులు, ఫ్లయింగ్ స్క్వాడ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, పంచాయతీ కార్యదర్శుల సమన్వయంతో ఎన్నికలు సమర్ధవంతంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. వెబ్ కాస్టింగ్ ద్వారా పోలింగ్ కేంద్రాలను పర్యవేక్షించడం జరుగుతుందని, ఈ నెల 17వ తేదీన ఉదయం 7 గంటల నుండి మధ్యాహ్నం 1 గంట వరకు పోలింగ్ జరుగుతుందని, మధ్యాహ్నం 2 గంటల నుండి కౌంటింగ్ జరుగుతుందని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరూ నిర్భయంగా, నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కు వినియోగించాలని, అధికారులు, మీడియా ప్రతినిధులు అర్హత గల ప్రతి ఒక్కరు ఓటు హక్కు వినియోగించుకునేలా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా పారదర్శకమైన ఎన్నికలు జరిగేలా అధికారులు తమకు కేటాయించిన విధులను బాధ్యతాయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. అనంతరం కోటపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. త్రాగునీరు, విద్యార్థినీ విద్యార్థులకు వేరువేరుగా మూత్రశాలలు, సౌచాలయాలు, వంటశాల, విద్యార్థులకు అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యత, రిజిస్టర్‌లను పరిశీలించారు. విద్యార్థులకు సకల సదుపాయాలతో కూడిన నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, ఈ క్రమంలో విద్యార్థులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించడంతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందిస్తూ వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధన చేయాలని, తరగతిలో వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు.

# విజయ్ ఈరోడ్ ర్యాలీకి పర్మిషన్

### 84 కండిషన్స్



కరూర్ తొక్కిసలాట తర్వాత ప్రముఖ నటుడు, టీవీకే చీఫ్ విజయ్ మరో ర్యాలీకి సిద్ధమయ్యారు. ఇటీవలే పుదుచ్చేరిలో ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించిన విజయ్.. ఈసారి తమిళనాడులోని ఈరోడ్‌లో ప్రచార ర్యాలీకి సిద్ధమయ్యారు. ఈ ర్యాలీకి ఈరోడ్ పోలీసులు తాజాగా పర్మిషన్ ఇచ్చారు. ఈనెల 18న ఈరోడ్‌లోని విజయపురిలో విజయ్ తన తదుపరి ఎన్నికల ప్రచార ర్యాలీని నిర్వహిస్తున్నారు. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకూ ర్యాలీ జరగనుంది. దాదాపు 16 ఎకరాల ప్రైవేట్ ఆలయానికి సంబంధించిన ల్యాండ్‌లో ఈ కార్యక్రమం జరగనుంది. ఈ ర్యాలీకి పోలీసులు షరతులతో కూడిన అనుమతులు మంజూరు చేశారు. కరూర్ తొక్కిసలాట ఘటన నేపథ్యంలో శాంతిభద్రతలకు సంబంధించి 84 కండిషన్స్ పెట్టారు. నిర్వాహకులు రూ.50 వేలు సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించాలని కోరారు. అంతేకాదు కార్యక్రమం అనంతరం వేదికను శుభ్రం చేసి.. తిరిగి నీట్‌గా అప్పగించాలని పేర్కొన్నారు. ఇక ర్యాలీకి అనుమతించడంతో టీవీకే ఏర్పాట్లను మొదలు పెట్టింది.

# గంగిపల్లి గ్రామ సర్పంచ్‌గా సుందిల్ల రాజేశ్వరిని గెలిపించండి

### మంత్రి వివేక్ వెంకటస్వామి



**జనోదయ, మంచిర్యాల జిల్లా ప్రతినిధి**

మంచిర్యాల జిల్లా గంగిపల్లి గ్రామంలో సోమవారం చెన్నూరు నియోజక వర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే,తెలంగాణ రాష్ట్ర గనులు, కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి పర్యటించారు. ఈ సందర్భంగా మంత్రి వివేక్ మాట్లాడుతూ సర్పంచ్ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థి సుందిల్ల రాజేశ్వరి మల్లేష్‌ను కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. గంగిపల్లి గ్రామానికి 117 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చామని,50లక్షలతో ప్రభుత్వ పాఠశాల కట్టిస్తున్నామని,జనవరిలో ఇంకొక 25 ఇండ్లు మంజూరు అయ్యేలా చేస్తామని,జనవరిలో గ్రామ అభివృద్ధి కోసం 20 లక్షల రూపాయలు కేటాయిస్తామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు రానివాళ్లకు వచ్చేలా చర్యలు చేపడుతామని, 2009లో సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ కాంగ్రెస్ హయంలోనే వచ్చిందని,ఇప్పుడు 3వ ఫేస్ 800 మెగవాట్ల ప్లాంట్ నిర్మాణానికి జనవరిలో శంకుస్థాపన చేయనున్నామని, ఎసటిపిపి ప్రభావిత గ్రామాల్లోని యువతకు ఉపాధి కల్పిస్తామని తెలిపారు. చెన్నూరులో యువతకు స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ నిర్మిస్తామని హామీ ఇచ్చారు.

# ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జనోదయ:మంచిర్యాల**

జిల్లాలోని నస్పూర్‌లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో ప్రజల సౌకర్యార్థం తపాలా శాఖ ఉప కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ పరిపాలన అధికారి పిన్న రాజేశ్వర్, తపాలా శాఖ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ ఆర్. రామారావు, సబ్ పోస్ట్ మాస్టర్ వి. రవి, టి. ప్రణబ్ లతో కలిసి తపాలా శాఖ ఉప కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం సమీకుత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో సబ్ పోస్ట్ ఆఫీస్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ కార్యాలయం ద్వారా పొదుపు ఖాతాలు, స్పీడ్ పోస్ట్, రిజిస్టర్ పోస్ట్, పార్శిల్ సేవ, జీవిత భీమా, ఆర్.డి., సుకన్య సమృద్ధి, టైం డిపాజిట్, పబ్లిక్ ప్రావిడెంట్ ఫండ్, మంత్లీ ఇన్కమ్ స్కీం, సీనియర్ సిటిజన్, నిసాన్ వికాస్ పాత్ర, ఇతర అన్ని తపాలా సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# భారత్‌కు మళ్లీ వస్తా

**మీకోసం కచ్చితంగా ఒక మ్యాచ్ ఆడుతా**
**ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ**



**ఢిల్లీ:** భారత్‌లో పర్యటిస్తున్న ఫుట్‌బాల్ దిగ్గజం లియోనల్ మెస్సీ , అతడి బృందం అభిమానుల ప్రేమాభిమానాలకు పులకించిపోతున్నారు. 'గోట్ ఇండియా టూర్ 2025'లో భారత్‌లో అడుగుపెట్టినా మెస్సీ టీమ్‌కు అడుగడుగునా జననీరాజనం లభించింది. మూడో రోజు ఢిల్లీలో అపూర్వ స్వాగతం అనంతరం అరుణ్ జైట్లీ స్టేడియంలో ఫ్యాన్స్‌ను అలరించాడు మెస్సీ. టీ20 ప్రపంచకప్ టికెట్ విడుదల చేసిన తర్వాత.. భారీగా తరలివచ్చిన అభిమానలను ఉద్దేశించి ఫుట్‌బాల్ ఐకాన్ మాట్లాడాడు. తాము మరోసారి భారత్‌కు వస్తామని, అప్పుడు కచ్చితంగా మ్యాచ్ ఆడుతామని మాటిచ్చాడీ సాకర్ లెజెండ్. అరుణ్ జైట్లీ స్టేడియంలో అభిమానులకు అభివాదం తర్వాత మెస్సీ మైక్ అందుకున్నాడు. ఈ మూడు రోజులు భారత పర్యటనలో తమకు లభించిన స్వాగత సత్కారాలకు ఫిదా అయిపోయామని చెప్పాడతడు. 'గోట్ ఇండియా టూర్ 2025లో భాగంగా వచ్చిన మా బృందానిపై మీరు చూపిన ప్రేమ, అభిమానానికి ధన్యవాదాలు తెలియజేస్తున్నా. మీ అందరిని కలవడం నాకు మర్చిపోలేని అనుభవం. మా పర్యటన తక్కువ రోజులే అయినప్పటికీ.. వేగంగా పూర్తైనప్పటికీ మీ నుంచి అంతులేని ప్రేమ మాకు లభించింది.నాపై మీకు ఎనలేని అభిమానం ఉందని తెలుసు. కానీ.. ప్రత్యక్షంగా చూడడం చాలా గొప్పగా అనిపించింది. గోట్ ఇండియా టూర్ 2025లో భారతీయులు మాకు స్వాగతం పలికిన తీరు.. మాకోసం స్టేడియాలకు పోటెత్తడం చాలా క్రేజీగా తోచింది. మీరు చూపించిన ప్రేమను మా వెంట తీసుకెళ్తున్నాం. మేము కచ్చితంగా తిరిగొస్తాం. ఏదో ఒకరోజు.. ఏదో ఒక సందర్భంలో మీకోసం మ్యాచ్ ఆడుతాం. మరోసారి చెబుతున్నా.. మేము తప్పనిసరిగా భారత్‌కు మళ్లీ వస్తాం. అందరికీ కృతజ్ఞతలు' అని మెస్సీ ఒకింత ఉద్వేగంగా మాట్లాడాడు.

# సీటు బెల్టుతో ఉరేసి..

**తలను మొండాన్ని వేరుచేసి..**
**ప్రియుడి చేతిలో ప్రియురాలి దారుణ హత్య**






ప్రియుడి చేతిలో ఓ యువతి దారుణ హత్యకు గురైంది. భర్తను వదిలేసి ప్రియుడితో సహజీవనం చేస్తున్న మహిళ ఆ ప్రియుడి చేతిలో హతమైంది. మరో యువతితో పెళ్లి నిశ్చయమైన యువకుడు.. అడ్డు తొలగించుకునేందుకు ప్రియురాలి ప్రాణం తీశాడు. హర్యానా రాష్ట్రంలోని బహదూర్‌గఢ్‌లో ఈ హత్య జరిగింది.వివరాల్లోకి వెళ్తే.. ఉత్తరప్రదేశ్ రాష్ట్రం సహరాన్‌పూర్‌కు చెందిన బిలాల్ అనే యువకుడు.. భర్తను వదిలేసి ఒంటరిగా ఉంటున్న ఉమ అనే మహిళతో రెండేళ్లుగా సహజీవనం చేస్తున్నాడు. ఈ క్రమంలో బిలాల్‌కు పెళ్లి నిశ్చయమైంది. దాంతో ఉమ తననే పెళ్లి చేసుకోవాలని బిలాల్‌పై ఒత్తిడి చేసింది. వేరే యువతిని పెళ్లి చేసుకుంటే తనతో సహజీవనం విషయం బయటపెడుతానని హెచ్చరించింది.దాంతో ఎలాగైనా ఉమను అడ్డు తొలగించుకోవాలని నిర్ణయించుకున్న బిలాల్ హిమాచల్‌ప్రదేశ్ టూర్ పేరుతో ఆమెను తన కారులో ఎక్కించుకున్నాడు. మార్గ మధ్యలో హర్యానాలోని బహదూర్‌గఢ్‌కు చేరుకోగానే తన కారులోని సీటు బెల్టుతో ఉమకు ఉరేశాడు. చనిపోయిన తర్వాత ఆమెను ఎవరూ గుర్తించకుండా ఉండటం కోసం తలను వేరుచేసి మొండాన్ని అక్కడే పడేశాడు. ఆ తర్వాత తలను తన వెంట తీసుకెళ్లాడు. మరో ప్రాంతంలో ఆ తలను కూడా పడేశాడు. ఈ నెల 6న రాత్రి ఈ హత్య జరుగగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. బహదూర్‌గఢ్‌లో మొండాన్ని గుర్తించిన పోలీసులు హర్యానాలోని అన్ని పోలీస్‌స్టేషన్‌లకు సమాచారం ఇచ్చారు. ఆమె ఎవరో గుర్తించేందుకు సీసీ ఫుటేజీని తనిఖీ చేశారు. హత్నీకుండ్ బ్యారేజ్ దగ్గర హత్యకు వినియోగించిన కారు వీడియోను గుర్తించారు.ఆ కారు నెంబర్ ఆధారంగా పోలీసులు బిలాల్‌ను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో ప్రశ్నించగా ఉమ వివరాలను వెల్లడించాడు. ఉమకు అప్పటికే వివాహం అయ్యిందని, ఆమెకు 13 ఏళ్ల కుమారుడు కూడా ఉన్నాడని తెలిపాడు. ఆమె భర్తను, కొడుకును వదిలేసి రెండేళ్లుగా తనతో సహజీవనం చేస్తున్నదని చెప్పాడు.

# మంచిర్యాల జిల్లాలో బయటపడిన దుర్గామాత విగ్రహం

**హాజీపూర్:** మంచిర్యాల జిల్లాలో తవ్వకాల్లో అమ్మవారి విగ్రహం బయటపడింది. గోదావరి పరిక్రమ యాత్రలో భాగంగా నేలమాలిగ గ్రామానికి వచ్చిన స్వామీజీలు చెప్పిన మాట మేరకు ఇవాళ తవ్వకాలు జరపడంతో దుర్గాదేవి విగ్రహం కనిపించింది. ప్రత్యేక పూజల అనంతరం నిర్వహించిన ఈ తవ్వకాలను చూసేందుకు జనాలు భారీగా తరలివచ్చారు. తవ్వకాలు జరుపుతున్న సమయంలో కొంతమంది భక్తులు పూనకాలతో ఊగిపోయారు. గోదావరి పరిక్రమ యాత్రలో భాగంగా ఈ నెల 12వ తేదీన మంచిర్యాల జిల్లాకు అయోధ్యలోని శ్రీరామమందిరంలోని పూజారితో పాటు వారణాసి, ఉత్తరప్రదేశ్‌కు చెందిన పీఠాధిపతులు, పలువురు స్వాములు వచ్చారు. ఈ సందర్భంగా ముల్కల మండలం నేలమాలిగలోని గోదావరి తీరంలో పుష్కరఘాట్‌కు వెళ్లే మార్గంలోని ఓ ప్రదేశాన్ని చూపించి, అక్కడ ఏదో తెలియని శక్తి ఉందని తెలిపారు. దీనికి సంబంధించిన వీడియోలు ఇటీవల సోషల్‌మీడియాలో వైరల్‌గా మారాయి. దీంతో స్థల యజమాని అనుమతి తీసుకున్న స్థానికులు, సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం తవ్వకాలు జరిపారు. ఈ తవ్వకాల్లో సింహంపై కూర్చున్న దుర్గామాత విగ్రహం బయటపడింది. ఈ విషయం తెలిసి మంచిర్యాల పట్టణ ప్రజలతో పాటు ఇతర ప్రాంతాల నుంచి ప్రజలు భారీగా తరలివచ్చి, అమ్మవారి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామీజీ చెప్పినట్లుగా అక్కడ దుర్గామాత విగ్రహం బయటపడటంతో గ్రామస్తులంతా హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# జీహెచ్ఎంసీ డివిజన్ల పెంపుపై హైకోర్టులో పిటిషన్



**హైదరాబాద్:** జీహెచ్ఎంసీలో డివిజన్ల పెంపును సవాలు చేస్తూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. హైదరాబాద్‌లోని రాంనగర్‌కు చెందిన వినయ్ కుమార్ అనే వ్యక్తి ఈ పిటిషన్‌ను దాఖలు చేశారు. దీన్ని అత్యవసరంగా విచారించాలని న్యాయస్థానాన్ని విజ్ఞప్తి చేశారు. డివిజన్ల పునర్విభజనలో అభ్యంతరాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోలేదని వినయ్‌కుమార్ తన పిటిషన్‌లో పేర్కొన్నారు. రాంనగర్ డివిజన్‌పై తన అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకునేలా ఆదేశాలు జారీ చేయాలని కోరారు. ఈ పిటిషన్‌పై విచారణను జస్టిస్ విజయ్‌సేన్ రెడ్డి ధర్మాసనం నేటికి వాయిదా వేసింది. ఇదిలా ఉంటే.. జీహెచ్ఎంసీ డివిజన్ల విభజన అశాస్త్రీయంగా జరిగిందని ఆరోపిస్తూ కమిషనర్‌కు బీఆర్ఎస్ వినతి పత్రం అందజేశారు. వార్డుల విభజనను పునః పరిశీలించాలని కోరారు.

**డివిజన్ల పునర్విభజనపై 1,328 ఫిర్యాదులు**

జీహెచ్ఎంసీలో డివిజన్ల పునర్విభజనకు ఆదేశాలిస్తూ ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో నగరాన్ని 300 డివిజన్లుగా విభజించారు. ఆయా డివిజన్లకు హద్దులను ప్రకటిస్తూ కొన్నిరోజుల క్రితం ప్రభుత్వం గెజిట్ ప్రచురించింది. గతంలోని డివిజన్లతో పోలిస్తే పాత జీహెచ్ఎంసీలోని డివిజన్ల సంఖ్య దాదాపు రెట్టింపయ్యింది. దీంతో జీహెచ్ఎంసీలో పునర్విభజన ప్రక్రియపై అభ్యంతరాలు పోటెత్తుతున్నాయి. అధికార పార్టీ నేతల నుంచి విపక్షాలు, కాలనీ సంఘాలు, స్థానికులు ఇలా అన్ని వర్గాలు తీవ్రంగా సర్కారును తీరును ఎండగడుతున్నాయి. వార్డులోని ఓటర్ల సంఖ్య, భౌగోళిక స్వరూపం, సరిహద్దులను సమన్వయం చేసుకుని చేపట్టాల్సిన వార్డుల విభజనలో శాస్త్రీయత ఏ మాత్రం పాటించ లేదంటూ భగ్గుమంటున్నాయి. 300 వార్డులను విభజించిన అధికారులు గందరగోళ పరిస్థితుల్లోకి తీసుకువచ్చారని, ఇంత హడావుడిగా విలీనం, వికేంద్రీకరణ ప్రక్రియను చేపట్టాల్సిన అవసరం ఏం వచ్చిందంటూ మండిపడుతున్నారు. ఈ నేపథ్యంలోనే డీలిమిటేషన్ పై అభ్యంతరాలు, సలహాల స్వీకరణ వారం వ్యవధి గడువు తుది దశకు చేరింది. బీఆర్ఎస్, ఎంఐఎం ఎమ్మెల్యేలు, బీజేపీ కార్పొరేటర్లు పెద్ద ఎత్తున పునర్విభజన జరుగుతున్న తీరుపై విమర్శించారు. రెండు రోజుల్లో అభ్యంతరాల గడువు ముగియనున్నది. ఇప్పటి వరకు 1328 మంది అభ్యంతరాలను వ్యక్తం చేశారు. ప్ర ధానంగా అభ్యంతరాలను 25 వేల ఓటర్లకు మించకుండా వార్డు లను ఏర్పాటు చేయాలని, ప్రస్తుతం ఉన్న వార్డుల పేర్లను మార్చాలని అభ్యం తరాలను వ్యక్తం చేస్తుండడం గమనార్హం.



**నేటి కౌన్సిల్‌పై సర్వత్రా ఆసక్తి**

జీహెచ్ఎంసీలోకి 27 పట్టణ స్థానిక సంస్థల విలీనం, వార్డుల డీలిమిటేషన్ పై ఈ నెల 16న జరగనున్న కౌన్సిల్‌లో బలంగా గళం విన్పించేందుకు బీఆర్ఎస్, బీజేపీ కార్పొరేటర్లు సిద్ధమయ్యారు.. వార్డుల పునర్విభజనపై జీహెచ్ఎంసీ అభ్యంతరాలు, సలహాలు స్వీకరిస్తుండగా, ఇప్పటికే పలువురు మేయర్‌ను కలిసి పునర్విభజన అశాస్త్రీయంగా, ఒక వర్గానికి రాజకీయ ప్రయోజనాన్ని చేకూర్చేలా జరుగుతున్నదని ఆరోపించారు. ఈ క్రమంలోనే కౌన్సిల్ సమావేశంలో కూడా పునర్విభజనపై నిరసనలు చేపట్టేందుకు సిద్ధమైన వేళ మంగళవారం జరిగే కౌన్సిల్ సమావేశం సర్వత్రా ఆసక్తి నెలకొంది.

## మూడు దేశాల పర్యటనలో ప్రధాని మోదీ..

**జోర్డాన్‌లో ఘన స్వాగతం**




ప్రధాని నరేంద్రమోదీ మూడు దేశాల పర్యటన సోమవారం మొదలైంది. ఈ పర్యటనలో భాగంగా ఆయన ముందుగా జోర్డాన్‌లోని అమ్మాన్‌కు చేరుకున్నారు. అమ్మాన్ విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధాని జాఫర్ హసన్ స్వయంగా ప్రధాని మోదీకి స్వాగతం పలికి ప్రత్యేక గౌరవం కల్పించారు.మోదీ తన మూడు రోజుల పర్యటనలో భాగంగా జోర్డాన్ తర్వాత ఇథియోపియా, ఒమన్ దేశాలను సందర్శించనున్నారు. భారత్-జోర్డాన్ మధ్య దౌత్య సంబంధాలు ఏర్పడి 75 ఏళ్లు పూర్తయిన నేపథ్యంలో ఈ పర్యటన చారిత్రక ప్రాధాన్యత సంతరించుకుంది. 37 ఏళ్ల సుదీర్ఘ విరామం తర్వాత భారత ప్రధాని జోర్డాన్‌లో పూర్తి స్థాయి ద్వైపాక్షిక పర్యటన చేపట్టడం ఇదే తొలిసారి.

## కాంగ్రెస్ పార్టీ మద్దతుదారులను గెలిపించండి

**మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**

**జనోదయ , భీమారం, డిసెంబర్ 16:**

మంచిర్యాల జిల్లా భీమవరం మండల్ గ్రామ పంచాయతీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరుస్తున్న అభ్యర్థులను భారీ మెజార్టీతో ప్రజలు గెలిపించగలరని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి, చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకటస్వామి అన్నారు. సోమవారం రోజున భీమారం మండలంలోని పలు గ్రామాల్లో సర్పంచులుగా పోటీ చేస్తున్న అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహించారు, భీమారం కాంగ్రెస్ పార్టీ మద్దతుతో పోటీ చేస్తున్న అలకాటి భాగ్యలక్ష్మి-తిరుపతికి మద్దతుగా ఆవుడం ఎక్స్ రోడ్ వద్ద ఏర్పాటుచేసిన బహిరంగ సభలో రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి మాట్లాడుతూ చెన్నూరు నియోజకవర్గం అభివృద్ధి తన ప్రథమ లక్ష్మమని, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందని నేను ఈ ప్రాంతం నుండి మంత్రిగా ప్రభుత్వంలో ఉన్నానని, ప్రజలు కాంగ్రెస్ పార్టీ మద్దతులను గెలిపించాలని, ప్రజల సంక్షేమం



కోసం కాంగ్రెస్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని, చెన్నూరు నియోజకవర్గం లో దందాలకు చోటు లేదని, గ్రామపంచాయతీ ఎన్నికలలో మంచి అభ్యర్థులను ఎన్నుకొని గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని అన్నారు, ఈ కార్యక్రమంలో మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు వోడ్నాల శ్రీనివాస్, అబ్దుల్ అజీజ్, నల్ల రవి, చేకూర్తి సత్యనారాయణ రెడ్డి, పోడేటి రవి, దర్శనాల రమేష్, అమర్ సింగ్, పాల్గొన్నారు

# ఓటమిని జయించి విజేతగా నిలిచి

## ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికైన పేదింటి విద్యార్థి



**పట్టుదలతో శ్రమిస్తే సాధించలేనిది ఏదీ లేదని నిరూపించాడు ఓ పేదింటి విద్యార్థి. తన ప్రయత్నంలో ఓటమి వెంటాడిన ప్రతీసారి పట్టు వదలని విక్రమార్కుడిలా కఠోర శ్రమతో తన లక్ష్యాన్ని చేరుకున్నారు.విజేతగా నిలిచిన ఆ యువకుడు యువతకు స్ఫూర్తిదాయకమయ్యాడు. చిన్నతనం నుండి కలగన్న ఎస్.ఐ ఉద్యోగాన్ని సాధించి తన స్వప్నాన్ని సాకారం చేసుకున్నాడు. మూడుసార్లు పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాన్ని కోల్పోయినా నిరుత్సాహానికి గురికాకుండా పట్టుదలగా శ్రమించి ఎస్ఐ ఉద్యోగానికి ఎంపికయ్యాడు.**

**ఓటమి నేర్పిన పాఠా లనే తన విజయానికి మెట్లుగా మార్చు కుని ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించిన అనిల్ కుమార్ నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఒకవైపు పేదరికాన్ని, మరోవైపు వెక్కిరించిన వరుస ఓటములను జయించి ఉక్కు సంకల్పంతో తనకు ఇష్టమైన పోలీసు శాఖలో కొలువుకొట్టాడు.**



స్ఫూర్తి

**జనోదయ, బెల్లంపల్లి, డిసెంబర్ 15:** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని మత్తమారి గూడెం గ్రామానికి చెందిన మందల అనిల్ కుమార్ తనకు ఇష్టమైన ఎస్ఐ ఉద్యోగం సాధించేందుకు కఠోరంగా శ్రమించారు. తన మేనమామ వెలగందుల శ్రీనివాస్ పోలీసు శాఖలో కానిస్టేబుల్‌గా విధులు నిర్వర్తిస్తుండడంతో ప్రజలకు సేవ చేయాలంటే పోలీసు శాఖలో ఒక అధికారిగా ఉండాలని చిన్నతనంలోనే బలంగా నమ్మాడు. మేనమామ శ్రీనివాస్‌తో కలిసి తన గ్రామానికి పక్కనే ఉన్న బెల్లంపల్లి ఏఆర్ హెడ్ క్వార్టర్ లోని మైదానంలో శారీరక సామర్థ్యానికి సంబంధించిన రన్నింగ్, లాంగ్ జంప్, హై జంప్, షాట్ పుట్ ఈవెంట్లను ప్రాక్టీస్ చేయడం అలవాటు చేసుకున్నాడు. మధ్యతరగతి కుటుంబం కావడంతో 7 వ తరగతి వరకు బెల్లంపల్లి సి ఎస్ ఐ పాఠశాలలో, భారతి జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్, భవిత డిగ్రీ కళాశాలలో బీకాం (కంప్యూటర్స్) పూర్తి చేశారు. మంచిర్యాలలో పీజీ చదివి హైదరాబాద్‌లో సొంతంగా గ్రూప్స్, ఎస్ఐ ఉద్యోగం కోసం ప్రిపరేషన్ కొనసాగించారు. చదువులో ప్రతిభ చూపుతున్న అనిల్ కుమార్ కు అతని కుటుంబ సభ్యులు ఎంతగానో సహకరించారు. మేనమామలు వెలగందుల శ్రీనివాస్, వెలగందుల వేణు, వెలగందుల సంతోష్‌లు వెన్నంటి ప్రోత్సహించారు. 2019 సంవత్సరం నుండి 2023 వరకు జరిగిన పోలీస్ సెలక్షన్స్ లో మూడుసార్లు కానిస్టేబుల్, ఒకసారి ఎస్ఐ ఉద్యోగానికి పోటీపడినా విజయం సాధించలేకపోయాడు. ఓటమి వెక్కిరిస్తున్న ప్రతిసారి కృంగిపోకుండా ఆత్మస్థైర్యంతో మళ్లీ శ్రమించడం అలవాటు చేసుకున్నాడు. తన సాధనకు మరింత పదును పెట్టాడు. ప్రైవేటు ఇన్స్టిట్యూషన్‌లో ప్రిపరేషన్ సాగించిన పుస్తకాలతో ఇంట్లోనే కుస్తీ పట్టారు. ఇంతలోనే మంచిర్యాల రైల్వే స్టేషన్ లోని ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్‌లో అసిస్టెంట్ ఇంజనీర్ ఉద్యోగాన్ని సాధించారు. అయిష్టంగానే విధుల్లో చేరి రెండు నెలలు మాత్రమే ఉద్యోగంలో కొనసాగారు. తాను రైల్వేలో ఉద్యోగం చేయనని, మళ్లీ ఎస్ఐ ఉద్యోగం కోసం ప్రిపరేషన్ కొనసాగిస్తానని కుటుంబ సభ్యులతో రోజు తన మనసులోని మాటను చెప్పి అందరినీ ఒప్పించాడు. 2022లో నిర్వహించిన ఎస్ఐ రాత, దేహదారుద్య పరీక్షల్లో విజేతగా నిలిచి సివిల్ ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించారు. కాళేశ్వరం జోన్ జోన్ పరిధిలో 28 పోస్టులకు నిర్వహించిన ఎంపిక పరీక్షలో బెల్లంపల్లి ప్రాంతం నుండి మందల అనిల్ కుమార్ మాత్రమే ఎంపికయ్యారు. ఓటమి నేర్పిన పాఠాలనే తన విజయానికి మెట్లుగా మార్చుకుని ఎస్ఐ ఉద్యోగాన్ని సాధించిన అనిల్ కుమార్ నేటి యువతకు ఎంతో స్ఫూర్తిదాయకంగా నిలిచారు. ఒకవైపు పేదరికాన్ని, మరోవైపు వెక్కిరించిన వరుస ఓటములను జయించి ఉక్కు సంకల్పంతో తనకు ఇష్టమైన పోలీసు శాఖలో కొలువుకొట్టాడు.

### పేద పిల్లల చదువుకు తోడ్పడుతా

**(ఎస్ఐ అనిల్ కుమార్)**

మాది పేద కుటుంబం. మా నాన్న పేరు శ్రీనివాస్. మా మేనమామలు నడిపే హెయిర్ కటింగ్ షాప్‌లో నాన్న ఇప్పటికి పనిచేస్తారు. మాది ఉమ్మడి కుటుంబం. మత్తమారి గూడెం గ్రామంలో అందరం కలిసే ఉంటాం. కుటుంబ సభ్యులు ప్రోత్స హించడం వల్లే నా లక్ష్యాన్ని చేరుకో గలిగాను. మా పెద్ద మామయ్య శ్రీనివాసే నాకు స్ఫూర్తి. అతను కానిస్టేబుల్ కావడంతో నేను పోలీస్ శాఖ వైపు ఆలోచించాను. నన్ను పోలీస్ అధికారిగా చూడాలన్నది మా అమ్మ కల. అది నెరవేరినందుకు చాలా ఆనందంగా ఉంది. నేను మూడుసార్లు కానిస్టేబుల్, ఒక్కసారి ఎస్ ఐ ఉద్యోగానికి పోటీపడి సాధించలేక పోయా ను. ఓటమి నాలో గెలవాలన్న కసిని పెంచింది. సొంతంగా తయా రు చేసుకున్న నోట్స్ ను రోజు చదవడం అల వాటు చేసుకున్న. ప్రతిరోజు 8 గంటల స్టడీ అవర్స్ కేటాయిం చుకున్న. నాకు ఓటమి ఎదురైన ప్రతీసారి నా కుటుంబ సభ్యులు వెన్ను తట్టి ప్రోత్సహించారు తప్ప ఎప్పుడూ నిరుత్సాహపర్చ లేదు. ప్రస్తుతం కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో ఎస్ఐగా విధులు నిర్వర్తిస్తున్న. పేద పిల్లల చదువుకు నా వంతు తోడ్పడుతా. ఉద్యోగాల కోసం ప్రిపరేషన్ సాగించే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు అండగా నిలుస్తా. పోలీసు ఉద్యోగాల కోసం శ్రమించే నిరుద్యోగ యువతకు ఉచిత క్యాంపులు నిర్వహించి వారిలో అవగాహన పెంపొందిస్తా. పలు సమస్యలపై పోలీస్ స్టేషన్‌కు వచ్చే పేద ప్రజలకు సేవ చేయడంలో నేను ఎప్పుడూ ముందుంటా.

# సింక్ హెూల్స్‌తో తుర్కియేలో వ్యవసాయ సంక్షోభం

### ఏటికేడు పెరుగుతూ వస్తున్న ముప్పు

**ఇస్తాంబుల్, డిసెంబర్ :**

తుర్కియేలో ప్రధాన ధాన్యాగారంగా ప్రసిద్ధి చెందిన గోధుమ ఉత్పత్తి ప్రాంతమైన కొన్యా మైదానం ఇప్పుడు తీవ్ర పర్యావరణ సంక్షోభాన్ని ఎదుర్కొంటున్నది. తుర్కియేలోని మొత్తం వ్యవసాయ భూమిలో 11.2 శాతం (2.6 మిలియన్ హెక్టార్లు) ఈ ప్రాంతంలోనే ఉంది. అయితే ఈ ప్రాంతంలో వందలాది సింక్‌హెూల్స్‌ను (భారీ గోతులు) గుర్తించడంతో అధికారులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది జాతీయ ఆహార భద్రతపై తీవ్ర ప్రభావం పడే అవకాశం ఉందని భయపడుతున్నారు. తుర్కియే విపత్తుల నిర్వహణ సంస్థ ఏఎఫ్ఏడీ అంచనా ప్రకారం ఈ ప్రాంతంలో 684 సింక్‌హెూల్స్‌ను అధికారికంగా గుర్తించారు.



# శబరిమలకు రికార్డు స్థాయిలో భక్తులు

### 25 లక్షలు దాటిన సంఖ్య



కేరళలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శబరిమలకు భక్తులు పోటెత్తుతున్నారు. ఈ ఏడాది మండల- మకరవిళక్కు వేడుకలు గత నెల 17వ తేదీ నుంచి ప్రారంభమైన విషయం తెలిసిందే. దీంతో అయ్యప్ప దర్శనానికి కేరళ, తమిళనాడు సహా దేశం నలుమూలల నుంచి పెద్ద ఎత్తున తరలివస్తున్నారు. ఈ క్రమంలో ఈ సీజన్‌లో ఇప్పటి వరకూ 25 లక్షల మందికిపైగా భక్తులు స్వామివారిని దర్శించుకున్నట్లు అధికారులు తాజాగా వెల్లడించారు.

# రేవంత్‌ది అసమర్థ పాలన

- కాంగ్రెస్ అడ్రస్ గల్లంతు కావడం ఖాయం
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్:** అడ్డదారిలో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీకి రాష్ట్రంలో ఇక కాలం చెల్లిందని పల్లె ప్రజలు తమ ఓటు ద్వారా మరోసారి తేల్చిచెప్పారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ప్ర భుత్వ పెద్దలు ప్రాతినిధ్యం వహించే నియోజకవర్గాల్లోనూ అధికార పార్టీ కోటలు బీటలు వారడం, రా ష్ట్రంలో మారుతున్న రాజకీయ ముఖచిత్రానికి నిదర్శనమని పేర్కొన్నారు. రేవంత్ రెండేళ్ల పరిపాలనా వైఫల్యాలకు తోడు, గ్యారెంటీల అమలులో చేసిన ఘోరమైన మోసాలే, కాంగ్రెస్ కు ఉరితాళ్లుగా మారి ఆ పార్టీని ప్రజా క్షేత్రంలో కూకటి వేళ్లతో పెకిలిస్తున్నాయని కేటీఆర్ తెలిపారు. పార్టీ గుర్తు లేని ఎన్నికల్లోనే అధికార పార్టీ దుస్థితి ఇలా ఉంటే, ఇక పార్టీ గుర్తుపై జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఇంతక న్నా ఘోర పరాభవం తప్పదని వ్యాఖ్యానించారు. అరాచక పాలనతో తెలంగాణ బతుకుచిత్రాన్ని ఛిద్రంచేస్తున్న రేవంత్ రెడ్డికి పంచాయతీ ఎన్నికల్లో వస్తున్న ఈ ఫలితాలు చెంపపె ట్టులాంటివని అన్నారు. నాడు బీఆర్ఎస్ హయాంలో జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అధికార పక్షం ఏకపక్షంగా విజయం సాధిస్తే, నేడు కాంగ్రెస్ సగం పంచాయతీలను కూడా గెలవక పోవడం, పల్లె పల్లెనా అధికారపార్టీపై పెల్లుబుకుతున్న ప్రజా గ్రహానికి స్పష్టమైన సంకేతమని అన్నారు. కాంగ్రెస్ అంటే అభ య హస్తం కాదు, రిక్త హస్తం అని రెండేళ్ల పాలనలోనే తేలి పోయిన నేపథ్యంలో ఇక సీఎం రేవంత్ అసమర్థ పాలనలో అసెంబ్లీ ఎన్నికల నాటికి అధికార పార్టీ అడ్రస్ గల్లంతు కావడం ఖాయమని కేటీఆర్ హెచ్చరించారు. రెం డేళ్లుగా కాం గ్రెస్ సర్కారు చేస్తున్న అరాచకాలు, మోసాలు, అవినీతి కుం భకోణాలపై అనునిత్యం బీఆర్ఎస్ సాగిస్తున్న సమరాన్ని గుం డెల నిండా ఆశీర్వదిస్తున్న తెలంగాణ సమా జానికి శిరస్సు వంచి పాదాభివందనలు తెలిపారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను కాంగ్రెస్ కబంధ హస్తాల నుంచి విడిపించే ఈ పోరా టాన్ని తమ భుజాలపై మోస్తున్న గులాబీ సైనికులను పార్టీ కంటికి రెప్పలా కాపాడుకుంటుందని భరో సానిచ్చారు.

# ఢిల్లీని కమ్మేసిన పొగమంచు

### 100కుపైగా విమానాలు రద్దు



చలి తీవ్రతకు ఉత్తరభారతం వణుకుతోంది . దేశ రాజధాని ఢిల్లీ సహా యూపీ, పంజాబ్, జార్కండ్, పశ్చిమ బెంగాల్ సహా పలు రాష్ట్రాల్లో ఉష్ణోగ్రతలు పడిపోవడంతో చలి తీవ్రత పెరిగింది. ఆయా ప్రాంతాలను దట్టమైన పొగ కమ్మేసింది.ఢిల్లీ -ఎన్సీఆర్ ప్రాంతాన్ని దట్టంగా పొగ కమ్మేసింది. దీంతో విజిబిలిటీ దారుణంగా పడిపోయింది. ఈ కారణంగా ఎదురుగా వస్తున్న వాహనాలు కనిపించని పరిస్థితి. దీంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. విమాన, రైలు రాకపోకలపై తీవ్ర ప్రభావం పడింది. ఫ్లైట్ రాడార్24 ప్రకారం.. పొగ మంచు కారణంగా సోమవారం ఉదయం ఢిల్లీ ఎయిర్‌పోర్టులో ఏకంగా 100కుపైగా విమానాలు రద్దయ్యాయి. సుమారు 300 విమానాలు ఆలస్యంగా నడుస్తున్నాయి. మరోవైపు లో విజిబిలిటీ కారణంగా దాదాపు 100 రైళ్లు ఆలస్యంగా నడుస్తున్నాయి. ఢిల్లీకి రాకపోకలు సాగించే 90 రైళ్లు సుమారు ఆరు నుంచి ఏడు గంటలు ఆలస్యంగా నడుస్తున్నాయి. పొగ మంచు పరిస్థితి నేపథ్యంలో ప్రయాణికులకు ఢిల్లీ ఎయిర్‌పోర్టు కీలక అడ్వైజరీ జారీ చేసింది. ప్రయాణికులు తమ విమాన స్టేటస్‌ను ఎప్పటికప్పుడు చెక్ చేసుకోవాలని సూచించింది. ఇండిగో, ఎయిరిండియా వంటి పలు విమానయాన సంస్థలు ప్రయాణికులకు అడ్వైజరీలు జారీ చేశాయి. విమానాశ్రయంలో దృశ్యగోచరత తగ్గడం వల్ల పలు విమానాలు రద్దు కాగా.. మరికొన్ని ఆలస్యమయ్యాయని తెలిపాయి. విమానాల స్టేటస్ గురించి తెలుసుకోవడం కోసం తమ వెబ్‌సైట్లను పరిశీలిస్తూ ఉండాలని ప్రయాణికులకు సూచించాయి.

# గ్రామీణ ఉపాధిపై కొత్త చట్టం..

### లోక్‌సభకు ప్రతిపాదిత బిల్లు..

**ఢిల్లీ:** గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు ఉపాధి కల్పించాలనే లక్ష్యంతో కేంద్రం తీసుకొచ్చిన పథకమే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం. ప్రస్తుతం.. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని రద్దు చేసి, దీని స్థానంలో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టే దిశగా కీలక ముందడుగు వేసింది. 'ది వికసిత్ భారత్.. గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ అజీవక మిషన్ గ్రామీణ్ ' పేరిట నూతన స్కీమ్‌ను ప్రతిపాదిస్తూ.. సంబంధిత బిల్లును లోక్‌సభ కు పంపింది. ఇది ఆమోదం పొందినట్లయితే.. ఎమ్ఎన్ఆర్ఈజీఏ స్థానంలో రానుంది. కొత్త పథకం ప్రకారం.. పని దినాల సంఖ్య 125 రోజులకు పెరగనుంది. గతంలో 100 రోజుల పని మాత్రమే ఉండేది.తొలుత ఈ పథకం 2005లో అమలులోకి వచ్చింది. కాగా అప్పటి యూపీఏ ప్రభుత్వం 2009 అక్టోబర్ 02 నుంచి దేశవ్యాప్తంగా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా పేరు మార్చింది. ఈ పథకం కింద.. ప్రతి గ్రామీణ నిరుపేద కుటుంబానికి ఒక ఆర్థిక ఏడాదిలో 100 రోజుల ఉపాధి పొందే



హక్కు ఉంటుంది. దీని పనితీరును పరిశీలించేందుకు 2022లో ఓ ప్రత్యేక కమిటీని నియమించింది ఎన్డీఏ ప్రభుత్వం.

# బాలు పాట అజరామరం

- మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు
- రవీంద్రభారతిలో బాలు విగ్రహావిష్కరణ
- సంగీతానికి ప్రాంతీయ భేదం లేదు : దుద్దిళ్ల
- నాన్న రాజకీయాలకు అతీతం: ఎస్పీ చరణ్



“ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన ప్రతి పాటా, ప్రతి రాగం ఒక భావ జలపాతం. ఆయన గొంతులో నవరసాలు నాట్యమాడేవి. బాలు పాట ఎంత గొప్పదో, ఆయన వ్యక్తిత్వం అంతకన్నా మధురమైంది” అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. “బాలు జీవితం సినీసంగీత చరిత్రలో ఓ మైలురాయి” అని అభివర్ణించారు. ఘంటసాల, బాలు ద్వయం తెలుగు పాటకు పట్టాభిషేకం చేశారని కీర్తించారు. తెలుగు పాటను ప్రేక్షకుల హృదయ సింహాసనంపై కూర్చోబెట్టడమేకాక.. తెలుగు సంగీత ప్రపంచానికి స్వర్ణయుగం తెచ్చిన ఘనత ఆ గురుశిష్యుల సొంతమని కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ది మ్యూజిక్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో సోమవారం రవీంద్ర భారతి ప్రాంగణంలో వెంకయ్యనాయుడు చేతులమీదగా పద్మవిభూషణ్, గానగంధర్వ పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ జరిగింది.



### అందరివాడు బాలు..దుద్దిళ్ల

ఒకటి, రెండు కాదు.. 14 భాషల్లో 40వేలకుపైగా పాటలు పాడి, సంగీత ప్రపంచంలోనే రారాజుగా నిలిచిన అమర గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఏ ఒక్క కులానికో, మతానికో, ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని.. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచ స్థాయి ప్రతిభామూర్తిని సమున్నతంగా గౌరవించుకోవడంలో భాగంగా కళలను ప్రోత్సహించే రవీంద్రభారతి ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం బాలు విగ్రహావిష్కరణను నిర్వహిస్తోందని చెప్పారు.





**హైదరాబాద్, డిసెంబరు 15 :** “ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఆలపించిన ప్రతి పాటా, ప్రతి రాగం ఒక భావ జలపాతం. ఆయన గొంతులో నవరసాలు నాట్యమాడేవి. బాలు పాట ఎంత గొప్పదో, ఆయన వ్యక్తిత్వం అంతకన్నా మధురమైంది” అని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్యనాయుడు కొనియాడారు. “బాలు జీవితం సినీసంగీత చరిత్రలో ఓ మైలురాయి” అని అభివర్ణించారు. ఘంటసాల, బాలు ద్వయం తెలుగు పాటకు పట్టాభిషేకం చేశారని కీర్తించారు. తెలుగు పాటను ప్రేక్షకుల హృదయ సింహాసనంపై కూర్చోబెట్టడమేకాక.. తెలుగు సంగీత ప్రపంచానికి స్వర్ణయుగం తెచ్చిన ఘనత ఆ గురుశిష్యుల సొంతమని కొనియాడారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ, ది మ్యూజిక్ గ్రూప్ సంయుక్త నిర్వహణలో సోమవారం రవీంద్ర భారతి ప్రాంగణంలో వెంకయ్యనాయుడు చేతులమీదగా పద్మవిభూషణ్, గానగంధర్వ పండితారాధ్యుల బాలసుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహావిష్కరణ జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ‘ఈ విగ్రహాన్ని చూస్తుంటే నిండైన తెలుగుతనం మూర్తీభవించిన బాలు రూపం కళ్లముందు సాక్షాత్కరించినట్టుంది’ అని ఆనందం వ్యక్తంచేశారు. బాలు పాట అజరామరమని కొనియాడారు. స్వర సారభౌమత్వానికి నిలువెత్తు నిదర్శనమైన బాలుతో తనది ఆత్మీయానుబంధమని వెంకయ్య గుర్తుచేసుకున్నారు. బాలు తండ్రి సాంబమూర్తి నెల్లూరులో త్యాగరాజ ఆరాధనోత్సవాలు నిర్వహించేవారని చెబుతూ.. ‘అప్పుడు నేను నెల్లూరివాడిని. ఇప్పుడు ఇక్కడే ఉంటున్నాను కనుక తెలంగాణ వాడిని. బహుశా! కన్నుమూసేది కూడా ఇక్కడేనేమో’ అంటూ వెంకయ్యనాయుడు ఉద్వేగ భరితంగా మాట్లాడారు.

**అందరివాడు బాలు..**

ఒకటి, రెండు కాదు.. 14 భాషల్లో 40వేలకుపైగా పాటలు పాడి, సంగీత ప్రపంచంలోనే రారాజుగా నిలిచిన అమర గాయకుడు ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ఏ ఒక్క కులానికో, మతానికో, ప్రాంతానికో చెందిన వ్యక్తి కాదని.. ఈ కార్యక్రమానికి హాజరైన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. ప్రపంచ స్థాయి ప్రతిభామూర్తిని సమున్నతంగా గౌరవించుకోవడంలో భాగంగా కళలను ప్రోత్సహించే రవీంద్ర భారతి ప్రాంగణంలో తెలంగాణ ప్రభుత్వం బాలు విగ్రహావిష్కరణను నిర్వహిస్తోందని చెప్పారు. ఢిల్లీలో ముఖ్యమైన సమావేశాల వల్ల సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎన్నికల వల్ల మంత్రి జూపల్లి కృష్ణారావు ఈ సభకు హాజరు కాలేకపోయాని శ్రీధర్ బాబు తెలిపారు. సంగీతానికి జాతీయత, భాష, ప్రాంతం వంటి భేదాలు లేవని నొక్కి చెప్పారు. హైదరాబాద్ వేదికగా ఎన్నో వందల పాటలు పాడి, ఈ ప్రాంత కీర్తిని ప్రపంచానికి చాటడంలో ప్రముఖ పాత్ర వహించిన బాలు సేవలను.. ఈ విగ్రహం భావితరాలకు గుర్తుచేస్తుందన్నారు. ఇక.. బాలు విగ్రహావిష్కరణ తెలుగు ప్రజలందరికీ గొప్ప గౌరవమని మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ హర్షం వ్యక్తం చేశారు. బాలు విగ్రహావిష్కరణకు పూర్తిసహాయ సహకారాలు అందించిన తెలంగాణ సాంస్కృతిక శాఖ కృషి ప్రత్యేకమైంది అని బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రామచంద్రరావు అభినందించారు. “బాలు పాట మధురం.. మాట ఆత్మీయం.. మనసు లాలిత్యం... సంస్కారం ఆచరణీయం” అని శాంతాబయోటెక్ వ్యవస్థాపకుడు వరప్రసాద్ రెడ్డి భావయుక్తంగా వివరించారు. బాలు కుమారుడు ఎస్పీ చరణ్ మాట్లాడుతూ.. “మా నాన్న ఎప్పుడూ రాజకీయాలకు అతీతంగానే మెలిగారు. వీళ్లు ఆత్మీయులు – వాళ్లు మిత్రులు అనికాకుండా అందరినీ తనవాళ్లుగా భావించారు” అంటూ తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా.. ఈ కార్యక్రమానికి ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం భార్య సావిత్రి, శుభలేఖ సుధాకర్, ఎస్పీ శైలజ దంపతులు, ఇతర కుటుంబ సభ్యులు, బాలు విగ్రహావిష్కరణకు కృషిచేసిన లోక్‌సభ సభ్యుడు మల్లు రవి సోదరుడు మల్లు ప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

**ఎలాంటి ఆటంకం కలగకుండా..**

రవీంద్రభారతిలో బాలసుబ్రహ్మణ్యం విగ్రహావిష్కరణ పోలీసుల గట్టి బందోబస్తు మధ్య ప్రశాంతంగా ముగిసింది. విగ్రహ ఏర్పాటును కొందరు తీవ్రంగా వ్యతిరేకిస్తున్న నేపథ్యంలో కార్యక్రమానికి ఎలాంటి ఆటంకం తలెత్తకుండా సభా ప్రాంగణంలో సోమవారం ఉదయం నుంచే అడుగడుగునా పోలీసులు మోహరించారు. పాసులు, గుర్తింపు కార్డులున్న వ్యక్తులను మాత్రమే ప్రాంగణంలోకి అనుమతించారు. కాగా.. బాలు విగ్రహావిష్కరణను వ్యతిరేకిస్తూ లోయర్ ట్యాంక్ బండ్ అంబేడ్కర్ విగ్రహం దగ్గర తెలంగాణ జేఏసీ ప్రతినిధులు నిరసన తెలిపారు.

**నాలుగేళ్ల ప్రయత్నమిది..**

ఎస్పీ బాలు విగ్రహం నెలకొల్పాలన్న సంకల్పంతో ది మ్యూజిక్ గ్రూపు సభ్యులు నాలుగేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. అది ఇప్పుడు ఫలించింది. బాలు విగ్రహం నెలకొల్పడానికి అనుమతి ఇవ్వాల్సిందిగా ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని తాము పలు మార్లు కోరినా, పెద్దలు స్పందించలేదని నిర్వాహకుల్లో ఒకరు చెప్పారు. అయితే, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత మంత్రి శ్రీధర్ బాబు మద్దతుగా నిలవడంతో పాటు.. మల్లు రవి సోదరుడు మల్లు ప్రసాద్ చొరవ తోడవడంతో బృందమంతా తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావును కలసి తమ అభిమతాన్ని వెల్లడించారు. అందుకు ఆయన.. బాలు విగ్రహావిష్కరణ బాధ్యతను తమ శాఖ నుంచి నిర్వహిస్తానని మాటిచ్చారు. అలా బాలు అభిమానులు తలపెట్టిన విగ్రహ ప్రతిష్ఠను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించిందని నిర్వాహకులు వివరించారు. అందుకు సీఎంతో పాటు మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లికి కృతజ్ఞతలు తెలిపారు.

**బాలు మెచ్చిన విగ్రహమే**

ఎస్పీ బాలసుబ్రహ్మణ్యం ‘శ్రీశ్రీశ్రీ మర్యాద రామన్న’ చిత్రంలో ‘ఏమి ఈ వింత మోహం’ అంటూ తొలి పాట పాడిన ఇదే రోజున (1966, డిసెంబరు 15) ఆయన విగ్రహావిష్కరణ జరగడం విశేషమని కార్యక్రమ వ్యాఖ్యాతలు సుమ, సీనియర్ ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. ఆనాడు ఆ పాట పాడడానికి బాలును సైకిల్‌మీద రికార్డింగ్ స్టూడియోకు తీసుకెళ్లిన ఆయన మిత్రుడు జీవీ మురళీని వక్తలు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. బాలు విగ్రహాన్ని తీర్చిదిద్దిన ప్రముఖ శిల్పి వడయార్‌ను కూడా సత్కరించారు. ఒక టన్ను కాంస్యంతో ఏడున్నర అడుగుల ఎత్తులో.. 60ఏళ్ల వయసులో మన గానగంధర్వుడు ఎలా ఉండేవారో ఆ రూపంలో విగ్రహాన్ని తయారుచేసినట్లు వడయార్ తెలిపారు. విగ్రహ తయారీకి సుమారు మూడునెలలు పట్టిందని చెప్పారు. గుంటూరులో ప్రతిష్ఠించిన బాలు విగ్రహన్ని కూడా తానే రూపొందించినట్లు తెలిపారు. “బాలుగారి తల్లిదండ్రులు సాంబమూర్తి, శకుంతలమ్మ విగ్రహాలు తయారు చేయించడం కోసంగా రాజమండ్రిలోని మా శిల్పశాలకు ఆ మహనీయుడు 2018–19 మధ్యకాలంలో మూడుసార్లు వచ్చారు. అప్పుడు నేను బాలసుబ్రహ్మణ్యం గారి నిలువెత్తు విగ్రహం డిజైన్‌ను రూపకల్పనచేసి ఆయనకు చూపించాను. చాలా సంతోషించారు. అలా రవీంద్రభారతిలో ఇప్పుడు ప్రతిష్ఠించిన తన విగ్రహాన్ని బాలుగారు ముందే కళ్లారా చూసుకోవడం ఈ ప్రతిమ ప్రత్యేకత” అని శిల్పి వడయార్ చెప్పారు.

# అభివృద్ధిని చూసి కాంగ్రెస్‌లో చేరికలు

## ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**జనోదయ, గంగాధర**

గంగాధర మండలం గర్షకుర్తి గ్రామ సర్పంచ్ చిందం ఆంజనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య–హరీష్‌తో పాటు పలువురు వార్డు సభ్యులు సోమవారం ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. గంగాధర ప్రజా కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారికి కాంగ్రెస్ కండువాలు కప్పి పార్టీ లోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ తోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్న నమ్మకంతోనే పార్టీలో చేరికలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, ఇచ్చిన హామీల ప్రకారం ఆరు గ్యారెంటీలను అమలు చేస్తోందని




తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి వేగంగా కొనసాగుతోంద న్నారు. తన నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తామని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో సర్పంచ్ చిందం ఆం జనేయులు, ఉప సర్పంచ్ దాది లావణ్య–హరీష్, వార్డు సభ్యులు దాది మోహన్, గజ్జెల రేవతి–రవి, చిందం శ్రీనివాస్, వేముల ధనలక్ష్మి, చిప్ప స్రవంతి–సురేశ్, దూస మధు, చిప్ప కమల, కట్ట కావ్య శ్రీ–వేణు, రామిడి శ్రీనివాస్ తదితరులు ఉన్నారు. ఈ కార్య క్రమంలో సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తీర్మల్ రావు, చిప్ప చక్రపాణి, శ్రీనివాస్, గుండ రాజేశం, దూసరాజు, సుధాకర్, కొలిపాక రాజు తదితరులు పాల్గొన్నారు.


# భార్య దాడిలో భర్త మృతి



**జనోదయ, మందమర్రి డిసెంబర్ 15:**
మద్యానికి బానిసై భార్య కూతురును వేధిస్తుండడంతో విసిగిపోయిన భార్య భర్తపై స్టీల్ రాడ్‌తో దాడి చేయగా అక్కడికక్కడే మృతి చెందిన ఘటన పట్టణంలోని రాజీవ్ నగర్‌లో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పట్టణ ఎస్సై రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని రాజీవ్ నగర్‌లో నివాసముండే లారీ డ్రైవర్ మాటేటి చంద్రయ్య తరచూ మద్యం సేవిస్తూ మద్యం మత్తులో భార్య, కూతురులను ప్రతి నిత్యం కొట్టడంతో విసిగిపోయిన భార్య లక్ష్మి స్టీల్ రాడ్‌తో తలపై కొట్టడంతో తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలాన్ని పట్టణ సీఐ కె శశిధర్ రెడ్డి, ఎస్సై రాజశేఖర్‌లు సందర్శించి మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుని సోదరి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు.

# అభివృద్ధే లక్ష్యంగా ముందుకు

**లక్షెట్టిపేట,జనోదయ,డిసెంబర్ 15:**
అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగుతామంటున్న పోతపల్లి గ్రామ సర్పంచిగా ఎన్నికైన నైనాల లక్ష్మి శంకర్. లక్షెట్టిపేట మండలంలోని పోతపల్లి గ్రామ సర్పంచ్ స్థానానికి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసి గెలిచిన నైనాల లక్ష్మి శంకర్,ఐదుగురు వార్డు సభ్యులు సోమవారం కొక్కిరాల సత్యపాల్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లోకి 30 మంది కార్యకర్తలతో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట మైనార్టీ టౌన్ ప్రెసిడెంట్ నవాబ్ ఖాన్, జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గుత్తి



కొండ శ్రీధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# అందుగులపేటలో బిఆర్ఎస్ అభ్యర్థి శ్రీలత ప్రచారం



**జనోదయ, మందమర్రి డిసెంబర్ 15:**
గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండలంలోని అందుగులపేట గ్రామ పంచాయతీలో బిఆర్ఎస్ బల పరిచిన లౌడం శ్రీలత తన ఎన్నికల ప్రచారం ముమ్మరం చేశారు. ప్రచారం చివరి రోజు సోమవారం గ్రామంలోని అన్ని వాడల్లో బిఆర్ఎస్ నాయకులు తన మద్దతు దారులతో కలసి ర్యాలీగా ఇంటింటికి వెళ్లి తనను ఆదరించి గెలిపించాలని కోరారు. తనను గెలిపిస్తే గ్రామాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని అన్నారు. గ్రామంలో మౌళిక వసతులు కల్పించడంతో పాటు గ్రామ రైతులకు ఇబ్బందిగా మారిన పెద్దవాగుపై వంతెన నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామపంచాయతీగా అందుగులపేటను తీర్చి దిద్దుతానని ఆమె స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ లౌడం రాజ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు, మద్దతు దారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# ముగిసిన ఎన్నికల ప్రచారం

## చివరి రోజు హోరాహోరీ ప్రచారం

**జనోదయ, మందమర్రి డిసెంబర్ 15:**
మూడో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచార పర్వం సోమవారంతో ముగిసింది. మండలం లోని పది గ్రామ పంచాయతీల పరిధిలో బరిలో నిలిచిన ప్రధాన పార్టీల అభ్యర్థులతో పాటు, స్వతంత్ర అభ్యర్థులు, ఆయా పార్టీల నాయకులు, తమ మద్దతు దారులతో హోరాహోరీగా ప్రచారం నిర్వహించారు. డప్పు చప్పుళ్ళు, సంప్రదాయ నృత్యాలతో భారీ ర్యాలీగా ఇంటింటికి తిరిగి తమను గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారానికి చివరి రోజు కావడంతో మండలంలోని అన్ని గ్రామ అన్ని గ్రామాలు అభ్యర్థుల ప్రచారాలతో హోరెత్తాయి. ఎన్నికల ఘట్టంలో ప్రచార పర్వం ముగియడంతో గ్రామాల్లో ప్రచార రథాలు మూగబోయాయి. గత వారం రోజులుగా ఆయా పార్టీల అభ్యర్థుల ప్రచార రథాలు ఉదయం నుండి సాయంత్రం వరకు ప్రచారాలతో హోరెత్తించగా ప్రచార పర్వం ముగియ డంతో మైకు మోతలు నిలిచిపోయి అభ్యర్థుల ప్రచార రథాలు మూగబో యాయి. ప్రచారం ముగియడంతో తెర వెనుక మంత్రాంగానికి ఆయా పార్టీల అభ్యర్థులు సిద్ధం అవుతున్నారు.





# వార్డ్ మెంబెర్స్ ఫోరం అధ్యక్షునిగా మేడి సుమన్ గౌడ్

**జనోదయ, గంగాధర డిసెంబర్ 15:**
మండల వార్డు మెంబర్ సభ్యుల ఫోరం అధ్యక్షుని నియామకానికి సంబంధించి నిర్వహించిన సమావేశం విజయవంతంగా జరిగింది. ఈ సమావేశంలో సభ్యులందరి సమ్మతితో లిమేడి సుమన్ గౌడ్‌ను ఏకగ్రీవంగా మండల వార్డు మెంబర్ సభ్యుల ఫోరం అధ్యక్షునిగా నియమించడం జరిగింది. ఈ సందర్భంగా సభ్యులంతా మేడి సుమన్ గౌడ్‌కు తమ పూర్తి మద్దతు ప్రకటించారు. మండల పరిధిలోని వార్డు మెంబర్ల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడం, ప్రజలకు అందాల్సిన ప్రభుత్వ పథకాలు సక్రమంగా అమలు కావడం, స్థానిక సంస్థల బలోపేతం కోసం సమిష్టిగా పనిచేయాలనే ల



క్ష్యంతో ఈ నియామకం జరిగినట్లు తెలిపారు. ఫోరం అధ్యక్షునిగా బాధ్యతలు స్వీకరించిన మేడి సుమన్ గౌడ్ మాట్లాడుతూ, సభ్యుల నమ్మకానికి కృతజ్ఞతలు తెలుపుతూ, అందరి సహకారంతో మండల అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

Publisher, Editor and Owned by Manasani Krishna Reddy, H No 4-81/1, Ramagundam, Elkalpalli, Karimnagar, Telangana - 505208. RNI No - APTEL/2022/81596 .. Cell No - 8074124190 ..... Printed At SUNDAY PRINTING PRESS,Rangareddy, Hyderabad - 500072 ..Cell No - 7386045673